క్లుప్తంగా

అభివృద్ధిపై దృష్టి పెట్టండి



జడ్చర్ల: మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిపై ఆరోపణలు చేయడం ఆపేసి ప్రస్తుత ఎమ్మెల్యే ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అభివృద్ధిపై దృష్టి సారించాలని డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య పేర్కొన్నారు. శనివారం లక్ష్మారెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లక్ష్మారెడ్డి తప్పుడు ఆరోపణలు మానుకోవాలన్నారు. ఆయన చేసిన అభివృద్ధిని గుర్తించాలన్నారు. ఇష్టానుసారంగా మాట్లాడడం విచారకరమన్నారు. అన్ని గ్రామాలకు బస్సులు నడపాలని కోరారు. అక్రమ ఇసుక రవాణాను ఎమ్మెల్యే ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. అనిరుధ్‌రెడ్డి రాజీనామా చేసి తిరిగి గెలిస్తే ఇక శాశ్వతంగా బీఆర్‌ఎస్ నుంచి అభ్యర్థి పోటీలో ఉండబోరని .. ఆయనకు సవాల్ విసిరారు. మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, నాయకులు ప్రణీల్‌చందర్, శ్రీశైలంయాదవ్, సతీష్, ఇమ్ము, తదితరులు పాల్గొన్నారు.

షార్ట్‌ఫిల్మ్ విడుదల

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు నాలక్ష్యం పేరుతో షార్ట్‌ఫిల్మ్ చిత్రీకరించారు. ఈమేరకు కళాశాల విద్యార్థిని భాగ్యలక్ష్మి డైరెక్టర్‌గా, నటులుగా పూజ, సింధు, పూలవర్ధన్, యాదయ్య తదితరులు నటించారు. కళాశాలలో శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, లక్ష్మీనారసింహ, గంగాధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గూరకొండ ఎంపీటీసీకి నివాళి

దేవరకద్ర: గూరకొండ ఎంపీటీసీ కాలె లక్ష్మీదేవమ్మ అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. కాగా ఆమె మృతిపై పలువురు సంతాపం ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం గ్రామానికి వెళ్లి ఆమె పార్థివ దేహంపై పూలమాలలు ఉంచి నివాళి అర్పించారు. ఆయన వెంట ఎంపీపీ రమాదేవి, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీకాంత్‌యాదవ్, యుగంధర్‌రెడ్డి, తిరుపతయ్య, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

అందరి సహకారంతోనే విద్యాభివృద్ధి

హన్వాడ: అందరి సహకారంతోనే విద్యాభివృద్ధి సాధ్యమని కొత్తపేట జెడ్పీహెచ్‌ఎస్ జీహెచ్‌ఎం ఇందిరాదేవి పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సమావేశం నిర్వహించారు. ప్రత్యేకాధికారి, ఎంపీఓ వెంకట్‌రెడ్డి ముఖ్యఅతిథి హాజరయ్యారు. ఇందిరాదేవి మాట్లాడుతూ గతంలో స్వయం పాలనలో ప్రతిభ చూపినవారికి, ఇటీవల గణతంత్ర్య వేడుకల్లో పోటీల్లో గెలిచిన వారికి తల్లిదండ్రుల సమక్షంలో బహుమతులు ప్రదానం చేశారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

అడ్డాకుల: మండలంలోని రాచాల గ్రామంలో లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు శనివారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. బోయపల్లి దేవమ్మ, వెంకటయ్య, వారి కుమారుడు బాలయ్య స్మారకార్థం ఏర్పాటు చేసిన పోటీల్లో మొత్తం 34 పాల్గొంటున్నాయి. పోటీలను మాజీ సర్పంచ్ పాశం తిరుపతయ్య, గ్రామ పెద్ద గవిని చెన్నారెడ్డి ప్రారంభించారు. రాచాల, జడ్చర్ల జట్ల మధ్యన ప్రారంభ మ్యాచ్‌ను నిర్వహించారు. ఆదివారం సైతంపోటీలు కొనసాగనున్నాయి. కార్యక్రమంలో నిర్వాహకులు చక్రధర్‌రెడ్డి, శ్రీను, జగన్, రాము, నరహరి, రంజిత్ కుమార్, బోయపల్లి రమేష్, బాలకృష్ణ, సాయి తదితరులు ఉన్నారు.



చెన్నకేశవస్వామి గోవిందా..



మల్లాపూర్‌లో చెన్నకేశవుడి రథోత్సవం



దేవరకద్రలో చెన్నకేశవస్వామి రథోత్సవం



రాచాలలో రథం వద్ద పూజలు

మిడ్జిల్: మల్లాపూర్‌లో లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రథోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి హజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత రథంను లాగారు. ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి, ఎంపీటీసీ గౌస్, నాయకులు అయ్యన్నగౌడ్, మల్లయ్య, రవీందర్‌రెడ్డి, సుకుమార్, మధు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర: మండల కేంద్రంలో శనివారం తెల్లవారుజామున ఘనంగా చెన్నకేశవస్వామి రథోత్సవం నిర్వహించారు. మూడు రోజులుగా జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో, పూలతో అలంకరించిన రథంపై చెన్నకేశవస్వామి శ్రీదేవి, భూదేవి సమేతంగా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం స్వామి వారికి శ్రీచక్ర స్నానం, పల్లకీసేవ కార్యక్రమాలను నిర్వహించారు. దేవాలయం వద్ద భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు.

అడ్డాకుల: మండల పరిధిలోని రాచాల చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి స్వామివారి రథోత్సవం నిర్వహించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసిన తర్వాత స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పల్లకీ తీసుకు వచ్చిన పండితులు వాటిని చిన్న తేరులో ఉంచి ఊరేగింపు చేశారు. అదేవిధంగా శనివారం సాయంత్రం ఉద్దాలోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్సీకాలనీ సమీపంలో ఉన్న ఆలయం నుంచి ఉద్దాలను బయటకు తీశారు. చెన్నకేశవస్వామి నామస్మరణ మధ్య వాటిని ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు చేశారు. గవిని చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్ పాశం తిరుపతయ్య, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



మల్లాపూర్‌లో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



రాచాలలో ఉద్దాల ఊరేగింపు

ఘనంగా మహాపడిపూజ

చిన్నచింతకుంట: అప్పంపల్లిలో అర్చకులు జంగం వీరేశం ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల శివభక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. భక్తి గీతాలు ఆలపించారు.

మార్కుల పరిశీలన



నవాబుపేట: పదో తరగతి విద్యార్థులకు సంబంధించి అంతర్గత మార్కుల పరిశీలన కార్యక్రమం శనివారం ప్రారంభించినట్లు జీహెచ్‌ఎం దశరథ్‌నాయక్ తెలిపారు. కారుకొండ పాఠశాలలో మండలంలోని అన్ని స్కూళ్ల మార్కులను పరిశీలించి.. తుది మార్కులు వేసినట్లు వివరించారు. హెచ్‌ఎంలు రమాకాంత్, వెంకట్రాములు, నారాయణచారీ, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణారెడ్డి కుటుంబాన్ని ఆదుకోవాలి

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): ప్రగతి శీల నాయకుడు, ప్రజా ఉద్యమాల నేత రామకృష్ణారెడ్డి అని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా సమన్వయ కర్త బిచ్చారెడ్డి శనివారం ఓప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

జాబితాలో తప్పులు ఉండరాదు



మాట్లాడుతున్న తహసీల్దార్ తిరుపతయ్య

మహమ్మదాబాద్: వచ్చే ఎన్నికల కోసం తయారుచేస్తున్న ఓటరు జాబితాల్లో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మహమ్మదాబాద్ తహసీల్దార్ తిరుపతయ్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలో బీఎల్‌ఓల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లోని ఓటరులిస్టులో ఉన్న డబుల్ పేర్లు తప్పుగా ఉన్న పేర్లను చేర్పుల మార్పులను పకడ్బందీగా చూడాలని తెలిపారు. డీటీ చంద్రశేఖర్, ఆర్‌ఐ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

యువజన విభాగాన్ని పటిష్టం చేయాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: యువజన కాంగ్రెస్ విభాగాన్ని మరింతగా పటిష్టం చేయాలని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, పార్లమెంట్ ఇన్‌చార్జీ షాబుద్దీన్ అన్నారు. పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.సల్మాన్ అధ్యక్షతన శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీలో పలువురికి నియమకపత్రాలు అందజేశారు. పట్టణ ఉపాధ్యక్షులుగా ఇమ్రాన్ ఖురేషి, సందీప్‌రెడ్డి, అవేజ్, చిరంజీవి యాదవ్, ప్రధాన కార్యదర్శులుగా ప్రశాంత్‌కుమార్, రహీం, హకీం, నిసార్ అహ్మద్, అలీ బామదుద్దాస్‌తోపాటు 8 మంది కార్యదర్శులుగా ఎంపికచేసి నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ ముందుండి పనిచేయాలని కోరారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా శ్రమించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు సాయిబాబా, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు సల్మాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హక్, నాయకులు పాల్గొన్నారు.



నియామకపత్రం అందుకొంటున్న నాయకులు

భూ వివాదంలో ముగ్గురిపై కేసు నమోదు



విరిగిపోయిన స్తంభాలు

అడ్డాకుల: మూసాపేట మండలం వేముల శివారులోని వ్యవసాయ పొలానికి సంబంధించిన వివాదంలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కె.సుజాత తెలిపారు. ఆమె వివరాల ప్రకారం... మూసాపేటకు చెందిన హసీనాబేగం, తాహేరా బేగం కొన్నేళ్ల కిందట వేముల బీటీరోడ్డు పక్కన వ్యవసాయ పొలం కొనుగోలు చేసి సిమెంట్ స్తంభాలతో కంచె ఏర్పాటు చేసుకున్నారు. తర్వాత కొన్నాళ్ల నుంచి పక్క పొలం యాజమాని కప్పెట అంజనేయులుతో భూమి హద్దుల వివాదం నడుస్తోంది. ఈక్రమంలో శనివారం హసినాబేగం, తాహేరాబేగంకు చెందిన పొలంలో ఉన్న సిమెంట్ స్తంభాలను ఆంజనేయులు కుటుంబ సభ్యులు విరగొట్టారు. దీనిపై బాధితులు మూసాపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించిన ఎస్‌ఐ సుజాత.. మోసిన్‌పాష ఫిర్యాదు మేరకు ఆంజనేయులు, అతడి భార్య, కుమారుడు రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా పక్కనే ఉన్న మరో పొలంలో కూడా ఆంజనేయులు కుటుంబ సభ్యులు ఇదే విధమైన ఘటనకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

లారీని ఢీకొన్న డీసీఎం : కేసునమోదు

అడ్డాకుల: మండల కేంద్రంలోని 44వ నంబర్ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో డీసీఎం డ్రైవర్‌కు ముప్పు తప్పిపోయింది. కర్నూల్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీని అడ్డాకుల ఫ్లైఓవర్ వద్ద వెనుక నుంచి డీసీఎం వచ్చి ఢీకొట్టింది. ఘటనలో డీసీఎం క్యాబిన్ దెబ్బతింది. కాగా డ్రైవర్ సురక్షితంగా ప్రమాదం నుంచి బయటపడ్డాడు. ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఎం.శ్రీనివాసులు తెలిపారు.

కులగణనపై హర్షం



బాలానగర్: మండల కేంద్రంలో జ్యోతిబాపూలే జయంతి వేడుకలు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనపై సభలో తీర్మానం చేయడం హర్షణీయమన్నారు. ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి, మండల అధ్యక్షుడు శంకర్ నాయక్ పాల్గొన్నారు.

అందుబాటులో ఉండాలి



నవాబుపేట: గ్రామీణ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని జిల్లాకు చెందిన ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ వివేక్‌సాగర్ సూచించారు. శనివారం మండల కేంద్రంలో ఆర్‌ఎంపీల సంఘం మండల అధ్యక్షుడు శివాజీ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నాయకులు శివ, అమర్‌సింగ్, మీనాక్షి, బోజయ్య, వెంకటేష్, రహూఫ్‌షరీఫ్, వెంకటయ్య, బాల్‌రాజ్ తదితరులు ఉన్నారు.

కోటకదిరలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం



మహబూబ్‌నగర్ రూరల్: కోటకదిరలో ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం–5 ఆధ్వర్యంలో ఏడు రోజుల శిబిరం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం విద్యార్థులు చంద్రమౌళీశ్వరాలయం పరిసర ప్రాంతంలో స్వచ్ఛ భారత్ చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని.. తద్వారా వ్యాధుల బారి నుంచి తప్పించుకోవచ్చని పేర్కొన్నారు. పర్యావరణ అంశాలపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సులేమాన్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి నాగరాజాచారి, న్యాయవాది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం వైపు అడుగులు వేయాలి

గండేడ్: విద్యార్థులు మంచి భవిష్యత్ కోసం.. ఇప్పటి నుంచే లక్ష్యం వైపు అడుగులు వేయాలని మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కొండల్‌రావు, స్కూల్ కాంప్లెక్సు హెచ్‌ఎం శంకరయ్య పేర్కొన్నారు. శనివారం వెన్నాచేడ్ మాడల్ స్కూల్ పదోతరగతి , ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు తమకంటూ ఓ లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలన్నారు. దానికనుగుణంగా ప్రణాళిక రూపొందించుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి



చిన్నచింతకుంటలో వేడుకల్లో జెడ్పీచైర్ పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

సాక్షినెట్‌వర్క్: కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మోసిన్‌ఖాన్ అన్నారు. జిల్లాకేంద్రం మెట్టుగడ్డలోని అంధుల పాఠశాలలో శనివారం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పండ్లు పంపిణీ చేశారు. జెడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మహమూద్ పాల్గొన్నారు.
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పురస్కరించుకుని ఎంపీపీ సుధాశ్రీ ఆధ్వర్యంలో శనివారం మన్యంకొండ శ్రీ అలివేలుమంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేసీఆర్ పేరిట అభిషేకం, అర్చన చేయించారు. ఓబ్లాయిపల్లి మాజీ సర్పంచ్ చంద్రకళ, మండల కోఆప్షన్ సభ్యుడు మస్తాన్, మాజీ మార్కెట్ డైరెక్టర్ నర్సిములు, నాయకులు పాల్గొన్నారు.
అడ్డాకుల, మూసాపేట మండల కేంద్రాల్లో వేడుకల్లో జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనర్సింహ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రం ఏనుగొండలోని రెడ్‌క్రాస్ అనాథాశ్రమంలో వేడుకల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సిములు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
నవాబుపేటలో జెడ్పీటీసీల రవీందర్‌రెడ్డి, విండో చైర్మన్ నర్సింహులు, ఎంపీపీ అనంతయ్య, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
జడ్చర్లలో జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, పీఏసీఎస్ చైర్మన్ సుదర్శన్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.
కౌకుంట్లలో నాయకులు శ్రీకాంత్, తుమ్మల శేఖర్‌రెడ్డి, షేక్ అబ్దుల జాంగీర్, కేబీఆర్ గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.
దేవరకద్రలో కొండ రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. డోకూర్‌లో నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
చిన్నచింతకుంటలో జెడ్పీచైర్ పర్సన్ స్వర్ణసుధాకర్ రెడ్డి, ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.
పాలమూరు యూనివర్సిటీలో బీ ఆర్‌ఎస్వీ నాయకులు తిరుమలేష్, పూర్ణచంద్రరావు, కిషోర్, రమేష్, తిమ్మప్ప, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.
మిడ్జిల్‌లో ఎంపీపీ సుదర్శన్, నాయకులు వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సుకుమార్, భీంరాజ్, జగన్, శేఖర్, బంగారు, రాఘవేందర్, దానయ్య, రమేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.
హన్వాడలో ఎంపీపీ బాల్‌రాజు, బీఆర్‌ఎస్ నాయకుడు మాధవులు, అనంతరెడ్డి, రమణారెడ్డి, సత్యం , లక్ష్మయ్య, కేశవులు, వెంకటయ్య, గంగాపురి, పాల్గొన్నారు.



జిల్లాకేంద్రంలో..



దోకూర్‌లో నోటు పుస్తకాల పంపిణీ

సబ్‌స్టేషన్ మంజూరు చేయండి



రాజాపూర్: కల్లేపల్లికి కొత్తగా విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంజూరు చేసి లోఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని రైతులు శనివారం ఏడీ తౌర్యానాయక్‌ను కోరారు. తమ గ్రామంతో పాటు చుట్టు పక్కల 15 గిరిజన తండాలు ఉన్నాయని వాటి కింద ఉన్న 80 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు తరచూ కాలిపోతున్నాయని దీని మూలంగా తమ వ్యవసాయ బోర్లు సైతం కాలుతున్నాయని సాగునే నమ్ముకుని జీవిస్తున్న తమ సమస్యను తీర్చాలని వారు ఏడీకి విన్నవించారు. రైతులు వెంకట్‌రెడ్డి, చిన్న శ్రీశైలంయాదవ్, మాధవాచారీ, శ్రీనివాస్‌రెడ్డి, మంజూనాయక్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులైన విద్యార్థులు



రాజాపూర్‌లో..



జిల్లాకేంద్రంలో..



రామచంద్రాపూర్‌లో వేడుకల్లో పాల్గొన్న డీఈఓ రవీందర్, ఏఎంఓ శ్రీనివాస్, సీఎంఓ బాలుయాదవ్

సాక్షినెట్‌వర్క్: జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తోటివారికి పాఠాలు బోధించారు. ఈ సందర్భంగ ప్రతిభ కనబరిచిన వారు బహుమతులు గెలుచుకున్నారు. రామచంద్రాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేడుకల్లో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంఓ బాలు యాదవ్, ఉపాధ్యాయులు భారతి, శ్రీరాం, జంబులయ్య, శ్రీనివాసులు, కరుణ పాల్గొన్నారు.
రాజాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వేడుకల్లో హెచ్‌ఎం సుధాపరిమళ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.
మహమ్మదాబాద్‌లో హెచ్‌ఎం రాజునాయక్, జైపాల్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ఠాగూర్ విద్యానికేతన్‌లో కరస్పాండెంట్ కళావతి, ఉపాధ్యాయులు శృతి, స్వప్న, సుమత, జయశ్రీ, పద్మ పాల్గొన్నారు.